## కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



కలెక్టర్‌ను సనా ్మనిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**కొడంగల్,ఫిబ్రవరి 10ప్రభాతవార్త**

వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యత లు చేపట్టిన కలెక్టర్ నారాయణరెడ్డిని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలిసి శాలువా, పూల మాలలతో సన్మానించారు.ఈ సందర్బంగా నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ది పనులతో పాటు సీసీ రోడ్లు,ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు సంబంధించి ఇసుక ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అలాగే నూతనంగా ఏర్పడిన దుద్యాల మండలంలో కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కుల పంపిణీలో ఎలాంటి జాప్యం లేకుండా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ఎమ్మెల్యే వెంట కొడంగల్ మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,బొంరాస్‌పేట్ పీఏసీఎస్ అద్యక్షులు విష్ణువర్దన్‌రెడ్డి,బీఆర్ఎస్ కొడంగల్,బొంరాస్‌పేట్ మండల పార్టీ అద్యక్షులు దామోదర్‌రెడ్డి,కోట్ల యాదగిరి,మహేందర్‌రెడ్డి,బొంరాస్‌పేట్ మాజీ వైఎస్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి,బీఆర్ఎస్ యువజన విభాగం తాలూకా అద్యక్షులు నరేష్‌గౌడ్,బాకారం అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భూమిని తీసుకొని మోసం చేశారు



ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

తాతాల కాలం నాటి సాగు చేసుకుంటున్న భూమిని మాయ మాటలు చెప్పి భూమిని తీసుకుని తమను మోసం చేశారని కొండకల్ తాండ వాసులు ఆవేధన వ్యక్తం చేశారు. శుక్రవారం శంకర్‌పల్లి మండలం కొండకల్ తాండలోని వారి పోలాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామానికి చెందిన విక్రమ్‌రెడ్డి దొర, అపర్ణ డెవలపర్స్ యాజమాని రవీందర్‌రెడ్డి, ఇద్దరు కలిసి తమకు మాయ మాటలు చెప్పి ఈ భూమి మాది అని చెప్పి మీరు ఇంతకాలం కబ్జాలో ఉన్నందుకు భూమి ఉన్నవారికి ఎకరానికి 10లక్షల, భూమిలేని వారికి 5లక్షల చొప్పున ఇస్తామని చెప్పి 4 సంవత్సరాలు గడుస్తున్న ప్రజలకు మాత్రం డబ్బులు ఇవ్వకుండా తమ భూముల్లో పనులు చేపడుతున్నారని వారు వాపోయారు. తమకు ఇస్తామన్న డబ్బులు ఇవ్వకపోతే తమకు చావే శరణ్యమని అన్నారు. ఈవిషయంపై పోలీసులు, అధికారుల దగ్గరకు వెళ్లిన తమపైనే కేసులు నమోదు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైన తమకు న్యాయం చేయకపోతే ధర్నాను కొనసాగిస్తామన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## మైసిగండికి రూ.8లక్షల ఆదాయం



మైసిగండి మైసమ్మదేవాలయం హుండి లెక్కింపు చేపడుతున్న సిబ్బంది

**కడ్తాల, పిబ్రవరి10, ప్రభాతవార్త:** కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మదేవత శివాలయరామాలయ దేవస్థానం హుండి లెక్కింపు శుక్రవారం ఆలయ ఆవరణలో నిర్వహించారు. 41 రోజులకు గాను భక్తులు 8,17,215 నగదును అమ్మవారికి సమర్పించుకున్నారు. రంగారెడ్డి జిల్లా దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్‌కుమార్, ఫౌండర్ ట్రస్టి చైర్మన్ లక్ష్మిశిరోలి, దేవాలయ ఈఓ స్నేహలతల సమక్షంలో సిబ్బంది హుండి లెక్కింపును చేపట్టారు. భక్తుల అనుగుణంగా దేవాలయ అభివృద్దిని చేపడుతామని వారు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, అర్చకులు ఆర్‌పి భాస్కర్, అరుణ్, మాదారం యాదగిరి, బోడియనాయక్, పి.కృష్ణ, చం ద్రయ్య, రాములు, దేవేందర్, రమాదేవి, శ్రీనివాసులు, పత్యనాయక్, కృష్ణయ్య, బిబిచారి, డిస్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలి

### -జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున,ఎన్నికల కోడ్‌ను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఎన్నికల కోడ్ అమలు పై జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్,వికారాబాద్ ఆర్డిఓ విజయ కుమారి,జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలతో టెలికాన్ఫిరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలలోని అన్ని మున్సిపాలిటీలు గ్రామ పంచాయతీలలో రోడ్లపై ఉన్న ఫ్లెక్సీలు,బ్యానర్లు ఫోటోలను వెంటనే తొలగించాలని ఆదేశించారు.ముందుగా కార్యాలయాలలో ఉన్న ప్రజాప్రతినిధుల ఫోటోలు వెంటనే తొలగించి స్టోర్ రూమ్‌లలో భద్రపరుచుకోవాలని ఆదేశించారు.ప్రైవేటు ఆస్తులపై పోస్టర్లో బ్యానర్లు పెట్టుకోవాలనుకుంటే తప్పకుండా అనుమతి పొంది ఉండాలన్నారు.లేకుంటే వాటిని కూడా తొలగించాలని సూచించారు.జిల్లాలో ఎక్కడా కూడా ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలని అన్నారు.ఎన్నికల కోడ్ ఉన్నంత వరకు అధికారులు ఎవ్వరు కూడా కలిసి బహిరంగ సభలలో పాల్గొనకూడదని,సమావేశాలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించరాదని తెలియజేశారు. తమ పరిధిలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు విరుద్ధంగా ఎలాంటి ప నులు చేపట్టకూడదని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**కలెక్టర్ కార్యాలయాన్ని స్వంత ఇంటిలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కలెక్టర్**

కొత్తగా నిర్మించుకున్న కలెక్టర్ కార్యాలయాన్ని ప్రతి ఒక్క అధికార తమ కార్యాలయాలను సొంత ఇంటి లాగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు.ప్రతిరోజు మూడుసార్లు టాయింలెట్స్‌లను పరిశుభ్రపరచుటకు స్కావెంజర్లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.తమ ఆఫీస్ సబార్డినేట్లతో కార్యాలయాలలో పరిశుభ్రత పనులను చేపట్టి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యాలయంలో పాత ఫర్నిచర్లకు ఉన్న స్టిక్కర్లను తొలగించి కలరింగ్ చేయించాలని ఆదేశించారు.సిబ్బంది అందరూ సమయపాలన పాటించే విధంగా చూడాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కార్యాలయాలను అధికారులతో కలిసి తనిఖీ చేవారు. కార్యాలయానికి గైర్హాజరైన వారి పట్ల ఆరా తీశారు.



### మార్చి 13న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

**- ఫిబ్రవరి 9 నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి**

**- ఎమ్మెల్సీ ఎన్నికల వివరాలు వెల్లడించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్**

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త) :**

మహబూబ్‌నగర్ - రంగారెడ్డి - హైదరాబాద్ ఉపాధ్యాయుల నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసన మండలికి ఎన్నికైన కాటేపల్లి జనార్థన్ పదవీ కాలం ఈ సంవత్సరం మార్చి 29న ముగుస్తున్నందున ఎమ్మెల్సీ స్థానాల భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం గురువారం ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మార్చి 13న ఎన్నికలు నిర్వహిస్తున్నందున మహబూబ్‌నగర్ - రంగారెడ్డి -హైదరాబాద్ ఉపాధ్యాయుల నియోజకవర్గం పరిధిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి గురువారం నుంచి అమలులోకి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

**ఎన్నికల షెడ్యూల్ వివరాలు...**

ఫిబ్రవరి 16న నోటిఫికేషన్ జారీ, ఫిబ్రవరి 23న నామినేషన్ దాఖలుకు గడువు, 24న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 27న ఉపసంహారణకు గడువు, మార్చి 13న ఎన్నికలు, మార్చి 16న ఓట్ల లెక్కింపు ఉంటుందని, మార్చి 21 నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తి అవుతుందని తెలిపారు. మహబూబ్‌నగర్ - రంగారెడ్డి -హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలో షాద్‌నగర్, చేవేళ్ల, ఇబ్రహీంపట్నం, రాజేందర్‌నగర్, కందుకూరు డివిజన్లలో కలిపి 8వేల 686 ఉండగా వీరిలో మహిళలు 4వేల 95 మంది, పురుషులు 4వేల 590 మంది, ఒకరు ట్రాన్స్‌జెండర్ ఉన్నారని కలెక్టర్ తెలిపారు.

# అభివృద్ధికి కేరాఫ్ నందిగామ

### -బిటి రోడ్డు ప్రారంభ వేడుకల్లో బీఆర్ఎస్ నేతలు

**నందిగామ ఫిబ్రవరి10,ప్రభాతవార్త :**

నందిగామ గ్రామ సర్వతోముఖాభివృద్ధి కంకణం కట్టుకున్నామని,ఎవరేన్ని అడ్డంకులు సృష్టించిన అవాకులు,చేవాకులు మాట్లాడిన తాటాకు చప్పులకు బెదిరేది లేదని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన నందిగామ అంబేద్కర్ చౌరస్తాలో కొత్తగా నిర్మించిన బిటి రోడ్డును సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ మేక్కోండ కుమార్ గౌడ్‌లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..షాద్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ప్రత్యేక చొరవతో ఆయన ఆశీస్సులతో నందిగామ మండలంగా గుర్తించడం చరిత్రలో ఓ సువర్ణ అధ్యాయమన్నారు.మండల కేంద్రం ముఖ్యద్వారం పిచ్చి మొక్కులతో,వ్యర్థాలతో నిండి ఇబ్బందిగా,తయారైయింన్నారు.ఇరుకుగా మారినా రహదారిని ఎమ్మెల్యే సహకారంతో రహదారిని విస్తరించి ప్రజలకు సౌకర్యవంతంగా బిటి రోడ్డును నిర్మించామన్నారు.అంతేకాకుండా పోలీస్ స్టేషన్ భవనం ,డబుల్ బెడ్ రూం ఇళ్ల,ఏమ్మార్సి భవనం,దేవాలయాల పునరుద్ధరణ,పాఠశాలల పునరుద్దరణ ,నందిగామ గ్రామపంచాయతీలోని అన్ని హామ్లెట్స్‌లలో సిసి రోడ్లు,అండర్ డ్రైనేజీలు,మంచినీటి బోరు బావులకు జేట్ పంపులు బిగించారన్నారు.డంపింగ్ యార్డు,స్మశాన వాటిక,పల్లె పకృతివనాలు వంటివి గతంలో ఎవరూ చేయని అభివృద్ధి పనులు చేశామన్నారు.మేం చేసిన అభివృద్ధి ప్రతిపక్ష నాయకులకు కనిపించకపోతే,పచ్చకామెర్లు వస్తే కంటి వెలుగులో చూపించుకొండని ఎద్దేవ చేశారు.రాజకీయాల్లో విమర్శలు చేయండి కాని నీచమైన ,అనుచిత వాఖ్యలు చేసేనత సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు.సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...మండల కేంద్రం అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు,జడ్పిటిసి ఈట గణేష్‌కు,ఎంపిపి ఎం.ప్రియాంకలకు అన్ని శాఖల అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రోడ్డు విస్తరణకు సహకరించిన అబ్దుల్ గన్ని,బెసనత చంద్రయ్యకు దన్యవాదాలు తెలిపారు.అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ వేడుకల్లో వార్డు సభ్యులు ఈశ్వర్,బి.శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ దార సురేష్,బీఆర్ఎస్ నాయకులు అడ్వకేటు శ్రీనివాస్ రెడ్డి,తుప్పుడు కిష్టయ్య,ఎపూరి ఆశీర్వాదం,పెంటయ్య గౌడ్,ఎర్రగారి రమేష్,సి.సంజీవ ,నర్సింలు,రాజీవ్ రెడ్డి,మురళి,నెహ్రుబాబు,గడ్డల యాదగిరి,బీస నర్సింహ్మా,గ్రామ యువకులు,తదితరులు పాల్గొన్నారు.



నందిగామ అంబేద్కర్ చౌరస్తాలో కొత్తగా ఏర్పాటు చేసిన బిటి రోడ్డును ప్రారంభిస్తున్న జడ్పివైస్ చైర్మన్ సర్పంచ్,తదితరులు

# గ్రామాల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు



అక్రమ నిర్మాణాలను జెసిబితో కూల్చివేసిన దృశ్యం



అక్రమ వెంఛర్ రోడ్లను జెసిబితో కూల్చివేస్తున్న దృశ్యం

### ..మేడ్చల్ జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తి

**శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

వివిధ గ్రామాల్లో అనుమతులు లేకుండ నిర్మించిన అక్రమ నిర్మాణాలను, అక్రమ గోదాము నిర్మాణాన్ని, అక్రమ వెంఛర్లను పంచాయతీ అధికారులు, సిబ్బంది దాడులు చేసి జెసిబిలతో కూల్చివేసినట్లు మేడ్చల్ జిల్లా పంచాయతీ అధికారి (డిపిఒ) రమణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్, బాబగూడ, శామీర్‌పేట గ్రామపంచాయతీల పరిధిలో పలు చోట్ల అక్రమ నిర్మాణాలను గుర్తించి జెసిబిలతో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొని కూల్చివేయటం జరిగిందన్నారు. మండల పంచాయతీ అధికారి (ఎంపిఒ) సునిత, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొని జెసిబిలతో అక్రమ కట్టడాలను కూల్చివేయటం జరిగిందన్నారు. అనుమతులు లేకుండ నిర్మాణాలు చేశారని వీటిని కూల్చివేయటం జరిగిందన్నారు. లాల్‌గడిమలక్‌పేట్ గ్రామపంచాయతీ పరిధిలోని అలియన్స్ గ్రూప్ వారు అక్రమంగ నిర్మించిన కట్టడాలను కూల్చివేయటం జరిగిందన్నారు. బాబగూడ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన గోదామును, శామీర్‌పేట గ్రామపంచాయతీ పరిధిలోని సెలబ్రిటీ క్లబ్ లోని అక్రమ వెంఛర్లను కూల్చివేయటం జరిగిందని డిపిఒ రమణమూర్తి పేర్కొన్నారు. దీనిలో శామీర్‌పేట ఎంపిఒ సునితతో పాటు పలు గ్రామపంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధరణి సమస్యలకై నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

అన్ని మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ధరణి సమస్యల పరిష్కారానికి నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, వికారాబాద్ ఆర్డీఓ విజయ కుమారి, తహసీల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మండలాలలోని తహసీల్దార్ కార్యాలయాలలో ధరణి సమస్యల పరిష్కారానికి ధరణి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్లు స్వయంగా ప్రజల నుంచి దరఖాస్తులు నేరుగా ఉదయం 10.30 గంటల నుంచి మధ్యా హ్నం 2 గంటల వరకు స్వీకరించాలని ఆదేశించారు. ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ధరణి సమస్యలు పరిష్కరించేందుకు తహసీల్దార్లు ధరణి ఆపరేటర్లతో కలెక్టర్ కార్యాలయానికి చేరుకోవాలని సూచించారు. ఒక్కొక్క తహసీల్దార్ కార్యాలయం నుంచి కనీసం 100 కేసులు పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణి సమస్యల పరిష్కారానికి క్లియర్‌గా ఉన్న కేసులను తీసుకురావాలని తెలిపారు. ముఖ్యంగా కోర్టు కేసులు లేనివి, ఈసీ క్లియర్‌గా ఉండి పట్టాదారు కబ్జాలో ఉండటంతో పాటు, ప్రస్తుత ధరణి పహాని, ఆర్.ఎస్.ఆర్ రిపోర్టు, ఈసీ లతోపాటు పాత పహాని, రీమార్క్ రిపోర్టులతో వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్‌లను సూచించారు. ఇట్టి సమస్యల పరిష్కారం వల్ల ప్రజలు సంతోషపడతారని, ప్రజావాణికి ఎక్కువ ఇబ్బందులు ఏర్పడవని తెలియజేశారు.

## పోలేపల్లిలో భక్తితో పులకరించిన భక్తజన సందోహం

**-సిడే కార్యక్రమానికి అధికసంఖ్యలో హాజరైన ప్రజలు**

**-అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**




అమ్మవారిని సర్శించుకున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త :**

దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామంలో మినీ మేడారంగా ప్రసిద్ది చెందిన పోలేపల్లి ఎల్లమ్మతల్లి బ్రహ్మోత్సవాలలో బాగంగా 2వ రోజు సిరిమానోత్సవ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గోని భక్తులు భక్తితో పులకరించిపోయారు.అమ్మవారి ఉత్సవ విగ్రహన్ని కొమ్ము, జెమిడికే వాయిద్యాలతో ఊరేగింపుగా జలిందకి తీసి సంప్రాదాయబద్దంగా పూజలు నిర్వహించి తిరిగి ఆలయంకు తీసుకువచ్చారు. ఆలయప్రాంగణంలో సాంప్రాదాయం ప్రకారం కుంభంపోసి అమ్మవారికి అలయకమిటీ నైవేద్యం సమర్పించింది.భక్తులు కోళ్లు,మేకలను అమ్మవారికి బలిచ్చారు.అనంతరం సిరిమానోత్సవ కార్యక్రమంకు పొడవాటి దూలం,కల రథంకు ఊయలవేలడదీసి ఊయలలో అమ్మవారి ఉత్సవ విగ్రహంను పెట్టి అలయం చూట్టు 5ప్రదక్షిణలు నిర్వహించారు.సిరిమానోత్సవ కార్యక్రమంలో శివసత్తులు,పూనకాలు, పోతురాజుల విన్యాసాల మద్య వివిధ రాష్ట్రల నుండి వచ్చిన భక్తులు గవ్వలు చల్లుతూ అమ్మవారు తమను చల్లగా చూడాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమాని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పోలీస్‌శాఖ తరపున భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయకమిటీ అన్ని ఏర్పాటు చేసింది.

## రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అరాచకపాలన



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎం.వి మోహన్‌రెడ్డి

**షాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అరాచకపాలన సాగుతుందని, సీఎం కేసీఆర్‌కు ఫాంహౌస్‌కు పంపేరోజు దగ్గరలోని ఉందని మాజీ ఎమ్మెల్సీ ఎం.వి మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం షాబాద్‌లో ప్రజాగోస -బీజేపీ బరోసా కార్యక్రమంలో భాగంగా పోలింగ్ బూత్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలకు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేసీఆర్ మూర్ఖత్వ పాలన గురించి ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి చెప్పాలన్నారు. తెలంగాణలో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని తెలిపారు. ఈనెల 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా 11వేల స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లను నిర్వహిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు జంగా రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, అసెంబ్లీ ఇంచార్జ్జి ప్రతాప్‌రెడ్డి, షాబాద్, చేవెళ్ల, శంకర్‌పల్లి మండలాల అధ్యక్షుడు కిరణ్, పాం దురంగారెడ్డి, రాములు, రాష్ట్ర స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ రాము, ప్రధాన కార్యదర్శులు సురేష్, హరీష్, యువమోర్చా జిల్లా కార్యదర్శి మహేందర్, నాయకులు రవీందర్‌రెడ్డి, మహేష్, సురేష్, శ్రీశైలం, గోవర్దన్, రవి, గోపాల్, శ్యాం, అనంతం, ఆంజనేయులు ఉన్నారు.

## శివగంగా రాజరాజేశ్వర దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**- బ్రహ్మోత్సవాలపై ఎంపీడీఓ కార్యాలయంలో రివ్యూ మీటింగ్**



రివ్యూ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎంపీపీ

**మహేశ్వరం, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త) :**

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని అత్యంత ప్రాధాన్యత కలిగిన శివగంగా రాజరాజేశ్వర దేవాలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే నవరాత్రుల బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రఘుమారెడ్డి ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి సబితాఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేలా కార్యక్రమాలు ఏలా చేపట్టాలో ఈ మీటింగ్‌లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఏకగ్రీవంగా తీర్మాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సునీతా అంధ్యనాయక్, ఎంపీడీఓ సుదర్శన్, దేవాలయ ఛైర్మన్ సుదీర్‌గౌడ్, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, తహసీల్దార్ మహమూద్ అలీ, ఎండీఓ నర్సింహా, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు క్రరోళ్ల చంద్రయ్య, మునగపాటి నవీన్, కృష్ణ, వీరబాబు, దేవాలయ డైరెక్టర్లు మిద్దింటి బాలరాజు, మహేందర్, ఆర్ అండ్ బి డీఈ, ఏఈ, మహేశ్వరం డిపో మేనేజర్, దేవాలయ ఏఈఓ, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సహకారం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

క్రీడాకారుల్లో దాగిఉన్న నైపుణ్యతను చాటేందుకు పోటీలు దోహదపడుతాయని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్ కళాశాల మైదానంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ప్రీమియం లీగ్ (జీఎంపీఎల్) టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌కు సంబంధించి మైదానంలో టాస్ వేసి ఆమె టోర్నీని ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర ధారుడ్యానికి ఎంతగానో దోహదపడుతాయని ఆమె పేర్కొన్నారు. మున్సిపాలిటీలో యువకులు పెద్దసంఖ్యలో ఉన్నారని వివిధ క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆమె సూచించారు. టోర్నమెంట్ క్రీడాకారుల మధ్య స్నేహభావం పెంపొందించడంతో పాటు ఐక్యతను ప్రదర్శించడానికి, క్రీడాస్ఫూర్తిని చాటడానికి ఉపకరిస్తుందన్నారు. యువత మద్యంకు బానిస కాకూడదని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సెల్‌పోన్లతో సమయం వృధా చేయకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకుంటే ప్రయోజనం కల్గుతుందన్నారు. నిర్వహకులు ఏలాంటి వివాదాలకు తావులేకుండా టోర్నమెంట్‌ను సజావుగా నిర్వహించి విజేతలకు బహుమతి ఇవ్వాలని పేర్కొన్నారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్‌ను నిర్వహకులు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి అంజనేయులుగౌడ్, బర్ల శశికళ దేవేందర్, బేతాల నర్సింగ్‌రావు, నాయకులు బర్ల హరిశంకర్, బండారు రాందాస్, పల్లె విజయ్‌గౌడ్, సాల్వేరు కిరణ్, ప్రకాష్, విక్రాంత్‌రెడ్డి, శ్రీకాంత్, అనిల్, ప్రశాంత్, అనిల్, శ్రీనివాస్, ప్రవీణ్, వెంకట్, శివ తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ గురుకుల్ మైదానంలో జీఎంపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం


భవాని రామలింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శివపార్వతుల కళ్యాణం

**ఆమనగల్లు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. నూతన ఆలయ ప్రారంభోత్సవం పురష్కరించుకుని మూడురోజుల పాటు ఉత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగానే శివపార్వతుల కళ్యాణాన్ని ఆలయ నిర్వహకులు జరిపించారు. కళ్యాణ ఘట్టాన్ని తిలికించేందుకు శివస్వాములతో పాటు సాధారణ భక్తులు పెద్దసంఖ్యలో రామలింగేశ్వరస్వామి ఆలయానికి చేరుకున్నారు. కాగా ఆలయ నిర్మాణదాత రేగట్టి శ్రీలతశ్రీనివాస్, నాగులపల్లి సుశ్మిత శ్రీకాంత్ దంపతులు వివాహా ఘట్టంలో పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య సంప్రదాయ పద్దతిలో మూలవిరాట్‌లు శివపార్వతులకు కళ్యాణాన్ని భక్తిశ్రద్దలతో అంగరంగ వైభవంగా జరిపించారు. కాగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమంలో రేగట్టి చంద్రయ్య కౌసల్య, శివస్వాములు లింగంపల్లి అశోక్, పద్మప్రశాంత్, వెంకటయ్య, అంజయ్య, బాలస్వామి, గుండ్రాతి కుమార్‌గౌడ్, రాజు, జెజ్జాయిల అంజి, వెంకటేశ్, గుండె యాదయ్య, గణేశ్, శివగౌడ్, దుర్గప్రసాద్, మహేశ్, శ్రీహరి, జంగయ్య, గజ్జెనరేశ్‌గౌడ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### ఇద్దరు వధువులకు ఎగిరిశెట్టి వివాహాకానుక


నవవధువుకు నగదును అందజేస్తున్న ఎగిరిశెట్టి సత్యం

**ఆమనగల్లు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామసర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం మరో ఇద్దరు నవవధువుకు కానుక నగదును అందజేశారు. గ్రామానికి చెందిన చిక్కొండ మంజుల చిన్నరాములు దంపతుల కూతురు పూజ, జవాజి బక్కమ్మ రామచంద్రయ్యగౌడ్ దంపతుల కూతురు శిరీషలకు సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి శుక్రవారం ఒక్కొక్కరికి పెళ్ళికానుకగా రూ. 10,116 రూపాయల నగదును అందజేసి ఆశీర్వదించారు. కాగా సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం పదవి చేపట్టిన నాటి నుండి నేటి వరకు గ్రామంలో వివాహం చేసుకున్న 56 మంది నవవధువులకు నగదును అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటయ్య, వార్డు సభ్యులు స్వాతిరమేశ్‌గౌడ్, చిక్కొండ సాయిలు, కొడిచెర్ల వెంకట్, జవాజి వెంకట్, చిక్కుడు యాదయ్య, సాకలి నరసింహ, కట్ట పర్వతాలు, చిక్కొండ గణేశ్, చిక్కొండ పెద్ద రాములు, జవాజి జంగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో సత్తాచాటిన చిల్కూర్ గురుకుల విద్యార్థులు

**మొయినాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**
జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకులం చిల్కూర్ బాలుర కళశాల విద్యార్థులు సత్తాచాట్టారు. గత నెల 24వ తేది నుండి 1వ తేది వరకు జరిగిన జె.ఈ.ఈ మెయిన్స్ పరీక్షల్లో మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ రెవెన్యూలో గల గురుకుల బాలుర పాఠశాల సాంఘీక సంక్షేమ విద్యార్థులు అడ్వాన్సు పరీక్షకు 20 మంది అర్హత సాధించి గురుకులాల సత్తాచాటారు. చిల్కూర్ గురుకులం నుండి మెత్తం 31 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 20 మంది అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి 20 మంది అర్హత సాధించారు. మిగితా 8 మంది విద్యార్థులు 80 శాతానికి పైగా పర్సంటైజ్ సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు. బి.రాజ్‌కుమార్ 86.8, బి.వినేయ్ కుమార్ 85.9, జె.రాములు 85.8, సీఎచ్ సందీప్ 85.3, డి.ప్రేమ్ కుమార్ 84.7, వై.దుర్గాప్రసాద్ 80.2, డి. ఎశ్వంత్ 80 శాతం, అనీల్ 80 శాతం ఉతీర్ణతను సాధించడం అందరిని ఆకర్షించింది, ఈ సందర్భంగా స్థానికులు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వై.సత్యనారాయణ మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలుగా చిల్కూర్ బాలుర పాఠశాల నుండి విద్యార్థులను వెలికితీస్తున్నామని, వారికి కావాల్సిన ప్రోత్సహన్ని గురుకులాల కార్యాదర్శి రోనాల్డ్ రోస్ సహయంతో విద్యార్థులకు అన్ని విధాల సహకారాలు అంధిస్తున్నారని అన్నారు, ప్రతీభ కనబరచడానికి విద్యార్థులను విధ్యాబోధనలతో మంచి మేదావులను చేస్తున్న ఉపధ్యాయులను మరియు విద్యార్థులను ప్రత్యేకంగా అభినంధించారు, రాబోయే రెండో ఫేస్‌లో మరింత మంది విద్యార్థులు అర్హత సాధించాలని, కోరుతు సాధించేటట్లు ప్రోత్సహిస్తున్నామని అన్నారు, మండల స్థానికులు, పలు రాజకీయ నాయకులు, గురకుల విద్యార్థుల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**
మండలంలోని కొర్రెముల గ్రామంలో ఉడుగుల యాదమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా అంత్యక్రియల నిమిత్తం గ్రామ సర్పంచ్ ఒరుగంటి వెంకటేశ్ గౌడ్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, స్థానిక నాయకులు ఉడుగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని విషయాల్లో ప్రతిభను కనబర్చాలి

**మేడ్చల్, ఫిబ్రవరి 10. ప్రభాతవార్త :** విద్యార్థులు అన్ని విషయాల్లో తమ ప్రతిభను కనబిర్చనప్పుడే ముందుకు సాగుతారని మేడ్చల్ ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయోలా అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ల్యాబ్ టు స్కూల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె సర్పంచ్ గీతతో కలిసి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తమ నూతన ఆలోచనలను అనుభవాలను వినియోగించుకుని కొత్తరకపు సాంకేతికను సృష్టించే విదంగా కృషి చేయాల్సిన భాద్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా లయోలా అకాడమీ చేస్తున్న కృషి అభినందనీయమని, విద్యార్థులకు నవీన పోకడలను నేర్పిస్తూ. వారిని ఉన్నత విలువలు గల విద్యను అందించేందుకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. అదే విదంగా మధ్యాహ్న భోజనం కూడ సక్రమంగా పెట్టాలని, భోజన నాణ్యత విషయంలో రాజీపడేది లేదని, మెనూ ప్రకారం వారికి భోజనం అందించాలని ఆమె ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్యనారాయణ, వార్డు సభ్యులు స్వప్న, దామోదర్‌రెడ్డి, హరిప్రసాద్, శ్రీనివాస్, పాఠశాల ఏఎంసీ చైర్మన్ యాదగిరి, ప్రధానోపాధ్యాయుడు భాలేష్, నాయకులు భాగ్యరెడ్డి, శ్రీనివాస్, లయోలా అకాడమీ ఎలక్ట్రానిక్ విభాగ అదిపతి షకీరా సుల్తానా, అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయిచిత్ర తదితరులు పాల్గొన్నారు.


డబిల్‌పూర్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ రజిత, సర్పంచ్ గీత

## వైద్య కళాశాల నిర్వహణకు తాత్కాలిక నిర్మాణపు పనులు పకడ్బందీగా చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి


ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**
జిల్లాకు మంజూరైన ప్రభుత్వ వైద్య కళాశాల నిర్వహణకు అనంతగిరి లోని టీబీ ఆసుపత్రిలో తాత్కాలిక నిర్మాణపు ప ులను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సంబంధిత అధికారుల ు ఆదేశించారు. శుక్రవారం టిబి ఆస్పత్రిలో చేపడుతున్న పనులను పరిశీలించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్, టీబీ ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇంజనీరింగ్ అధికారులతో కళాశాల నిర్వహణకు చేపట్టాల్సిన నిర్మాణాలపై సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త కళాశాల భవనం పనులు పూర్తయ్యే వరకు సమయం పడుతుందని, అందుకు కనీసం మొదటి, రెండవ సంవత్సరం తరగతుల నిర్వహణకు సరిపడా నిర్మాణాలను, టీబీ ఆసుపత్రిలో రీనోవేషన్ పనులను చేపట్టాలన్నారు. ఆగష్టు మాసంలో మొదటి సంవత్సరం వైద్య కళాశాల తరగతుల నిర్వహణకు సిద్ధం చేయాలని సూచించారు. ఇతర జిల్లాలలో ఉన్న కళాశాలలకు ధీటుగా నిర్మాణాలు చేపట్టి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. కళాశాల ఆవరణలో అవసరమైన రోడ్లు, వీధి దీపాలతో పాటు డ్రైనేజీ ప ులను వెంటనే చేపట్టాలని సూచించారు. వర్షాకాలానికి ముందు మే నెల ఆఖరు వరకు అనుకూల వాతావరణం ఉండనుండటంతో ప ులు పూర్తి చేసుకోవాలని సూచించారు. కళాశాలకు అవసరమైన ఫర్నిచర్, ఎక్విప్మెంట్, నీటి సదుపాయం, మరుగుదొడ్లు లాంటి మౌలిక సదుపాయాలన్నీ కల్పించాలన్నారు. ఆకర్షణీయమైనా మెయిన్ గేట్ తో పాటు బౌండరీ వాల్, కలరింగ్ పనులు చేపట్టి అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి టీబీ ఆసుపత్రిలో అడ్మినిస్ట్రేషన్ బ్లాక్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజియాలజీ, డిపార్ట్మెంట్ ఆఫ్ బయో కెమిస్ట్రీ, బాల బాలికలకు కామన్ హాల్, లెక్చర్ హాల్, సెంట్రల్ లైబ్రరీ తదితర బ్లాక్ లు పరిశీలించి చేపట్టాల్సిన పనులపై సూచనలు చేశారు. అనంతరం అనంతగిరిలో 50 పడకల ఆయుష్ ఆస్పత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఆసుపత్రి ముందు భాగంలో, డ్రగ్స్ స్టోరేజ్ వె ుక భాగంలో నిర్మాణపు పనులు చేపట్టాలని అన్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయినందున పనులను వెంటనే చేపట్టాలన్నారు. ఏరియా ఆసుపత్రిలో వైద్య కళాశాల కొసం నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణపు పనులను కలెక్టర్ పరిశీలించారు. ఇందుకు అవసరమైన అదనపు స్థలాన్ని ఆసుపత్రి పక్కనే గల స్థల యజమానితో చర్చించి ఫైనల్ చేయాలని వికారాబాద్ తహసీల్దార్ కు సూచించారు. ఆసుపత్రి పనులను వేగ వంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగవల్లి, టీబీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చల్లా దేవి, టి.ఎస్.ఎం.ఎస్.ఐ.డి.సీ ఈఈ శ్రీనివాసరావు, డిఈ లు లక్ష్మీనారాయణ, రవీందర్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో టిఎన్‌జిఓల పాత్ర కీలకం



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో టిఎన్‌జిఓస్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న టిఎన్‌జిఓస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, జిల్లా అధ్యక్షులు రవిప్రకాశ్ పలువురు నాయకులు, ఉద్యోగులు

**-ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టిఎన్‌జిఓస్ కృషి**
**-టిఎన్‌జిఓస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్**
**-జిల్లా టిఎన్‌జిఓస్ డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ**
**-పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలులో ఉద్యోగుల (టిఎన్‌జిఓల) పాత్ర కీలకమని టిఎన్‌జిఓస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా టిఎన్‌జిఓల డైరీని, క్యాలండర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి, టిఎన్‌జిఓస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ లు ఆవిష్కరించారు. జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్ ఆధ్వర్యంలో డైరీ 2023,క్యాలండర్స్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న టిఎన్‌జిఓస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ మాట్లాడుతూ అభివృద్దిలో, సంక్షేమ పథకాల అమలులో టిఎన్‌జిఓల కృషి ఉంటుందని అన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించటానికి టిఎన్‌జిఓస్ కృషి చేస్తుందన్నారు. ఉద్యోగుల సమస్యలు, కాంట్రిబ్యూటరీ పెన్షన్, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, 2023పిఆర్‌సి సకాలంలో సాధించుకుంటామని ఆయన అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు. ప్రభుత్వ విధానాలను అమలు చేయటంలో ఉద్యోగుల కృషి ఘనసీయమని అన్నారు. దీనిలో పాల్గొన్న టిఎన్‌జిఓస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిని ఘనంగ జిల్లా అధ్యక్షులు సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్, మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, టిజిఓస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌మూర్తి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శామ్యూల్‌పాల్, ఉపాధ్యక్షులు హరి, మెదక్ జిల్లా అధ్యక్షులు నరేందర్, కార్యదర్శి రాజ్‌కుమార్, సంగారెడ్డి కార్యదర్శి నరసింహులు, జిల్లా వివిధ యూనిట్ల అధ్యక్షులు, ఫోరం, నాలుగవ తరగతి ఉద్యోగుల అధ్యక్ష,కార్యదర్శులు, పలువురు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలి

**-పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ఉండాలి**
**-మాజీ మంత్రి, బిజెపి నాయకులు మర్రి శశిధర్‌రెడ్డి**
**-పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి**



తుర్కపల్లిలో జరిగిన ప్రజా గోస, బిజెపి భరోసా స్వీట్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న మాజీ మంత్రి,బిజెపి నాయకులు మర్రి శశిధర్‌రెడ్డి,పాల్గొని మాట్లాడుతున్న జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమర్‌రెడ్డి,పాల్గొన్న రాష్ట్ర, జిల్లా, మండల,గ్రామ నాయకులు, తదితరులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**
బిజెపిని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపటమే లక్ష్యంగా బిజెపి నాయకులు పతి గల్లీ, ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగట్టాలని, పార్టీ నాయకులు ప్రజల్లో ఉండాలని మాజీ మంత్రి, బిజెపి నాయకులు మర్రి శశిధర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా గోస, బిజెపి భరోసా స్వీట్ కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగ మర్రి శశిధర్‌రెడ్డి బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో మాజీ మంత్రి, బిజెపి నాయకులు మర్రి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ శక్తికేంద్రాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగ 11వేల చోట్ల బిజెపి కార్నర్ మీటింగ్‌లు జరుగుతున్నట్లు తెలిపారు. 15రోజుల పాటు బిజెపి సమావేశాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. బూత్ స్థాయి నుంచి బిజెపిని బలోపేతం చేయటంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను, బిఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్దిని ప్రజలకు వివరించటం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగ 119నియోజకవర్గాల్లో బిజెపి ప్రజా గోస,బిజెపి భరోసా సమావేశాలను నిర్వహిస్తుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాల నేతృత్వంలో బిజెపి అధికారమే లక్ష్యంగ పనిచేస్తుందన్నారు. బిజెపి విప్లవాత్మక మార్పులు తీసుకరావటానికి కృషి చేస్తుందన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగట్టటానికి ఎప్పటికపుడు పనిచేయాలని మర్రి శశిధర్‌రెడ్డి సూచించారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారమే లక్ష్యంగ పాటుపడుతున్నట్లు, ప్రజల నుంచి ఆశీర్వాదాలు పొందాలని పార్టీ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ధి శ్రీనివాస్, జిల్లా బిజెపి ప్రధాన కార్యద్శి జిలాల్లల తిరుమలరెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, జిల్లా నాయకులు ఎన్.హైమారెడ్డి, ఎస్ వెంకట్‌రెడ్డి, శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి కీసరి నర్సింగ్‌రావు, బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.రవీందర్‌గౌడ్, మండల నాయకులు వరప్రసాద్‌రెడ్డి, ఎస్టీమోర్చ రాష్ట్ర నాయకులు బిక్కు నాయక్, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి, జిల్లా నాయకురాలు విజయలక్ష్మి, అశోక్, డి.పవన్‌గౌడ్, నర్సింగ్‌రావు, బి.శివ, రాజు, శ్రీనివాస్, పలువురు జిల్లా, మండల, గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నివేదన యాత్రకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**: మక్కపల్లి స్వరూపా శ్రీనివాస్**

**యాచారం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**
నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ప్రగతి నివేదన యాత్ర చేస్తున్న బిఆర్‌ఎస్ నాయకులు మంచికంటి ప్రశాంత్‌కుమార్‌రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూపా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేటితో ప్రగతి నివేదన యాత్ర 19 రోజుల్లో 39 గ్రామాల నుండి 270 కిలోమీటర్లు పూర్తి చేసుకుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడమే లక్ష్యంగా పాదయాత్ర ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ భవిష్యత్‌లో ప్రజలకు కావాల్సిన అవసరాలను అడిగి తెలుసుకుంటున్నారన్నారు. పాదయాత్రకు ప్రజల నుండి పార్టీలకతీతంగా బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ పాదయాత్రకు ప్రజలందరూ సహకరించాలని ఆమె కోరారు.

## జాతీయరహదారిపై సమస్యలు పరిష్కరించాలి

**-ఎంపి లక్ష్మణ్‌కు ఎంపిపి వినతి..మంత్రికి లక్ష్మణ్ లేఖ**

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలంలోని హైదరాబాద్-భూపాలపట్నం జాతీయరహదారి (163)పై సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి రాజ్యసభసభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఘట్‌కేసర్ గట్టుమైసమ్మగుట్ట వద్ద అండర్‌పాస్, ఫుట్‌ఓవర్ వంతెన నిర్మాణం చేయాలని, అవుషాపూర్‌లో అసంపూర్తిగా ఉన్న వంతెన నిర్మాణం పూర్తి చేయాలని, ఎస్‌పిఆర్ స్కూల్ వద్ద జమీలాపేట్ రోడ్డు వరకు ఫుట్‌ఓవర్ వంతెన చేయాలని, బైపాస్ రహదారిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, వరదనీరు పోవడానికి కాలువ నిర్మాణం చేయాలని ఎంపీ లక్ష్మణ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఎంపీ లక్ష్మణ్ ఈసమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయరహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి లేఖను అందజేశారని ఎంపిపి తెలిపారు.

## నవాబ్‌పేట్ ఎస్‌ఐగా భరత్ భూషణ్ అటాచ్..


జిల్లా ఎస్పీ కోటిరెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలుపుతున్న భరత్‌భూషణ్

**వికారాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**
నవాబ్‌పేట్ ఎస్‌ఐ గా భరత్ భూషణ్‌ను అటాచ్ చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నవాబుపేట్ ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న భరత్‌రెడ్డి ధీర్ఘకాలిక సెలవుపై వెళ్ళడంతో భరత్‌భూషణ్‌ను అటాచర్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై ఎస్పీ కోటిరెడ్డిని భరత్‌భూషణ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

### డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష

**వికారాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**
డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి మూడు రోజులు జైలు శిక్ష, జరిమాన విధించిన సంఘటన మర్పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి మర్పల్లి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మర్పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ చేస్తుండగా, మనోజ్‌కుమార్ అనే వ్యక్తి మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులకు చిక్కాడు. ఈ విషయమై సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుచగా, మూడు రోజుల జైలు, రూ.2 వేలు జరిమాన న్యాయమూర్తి విధించినట్లు మర్పల్లి పోలీ సులు తెలిపారు.

### జెఈఈ మెయిన్స్‌లో అన్‌అకాడమీ లెర్నర్స్ 90శాతం పొందారు

నాగారం ఫిబ్రవరి10,ప్రభాతవార్త : అన్‌అకాడమీ యొక్క అతిపెద్ద లెర్నింగ్ ప్లాట్ ఫార్మ్,జెఈఈ మేయిన్ 2023 సెషన్ 1 పరీక్షలో దాని 6380 మంది లెర్నర్స్ 90 శాతానికి పైగా పొందారని ఇందులోంచి 864 లెర్నర్స్‌కి పైగా 99శాతం ప్లస్ స్కోర్ చేశారు.మరియు 67 మంది లెర్నర్స్ 99.9 శాతం సాధించారని ప్రకటించిం ది.3748 మందికిపైగా లెర్నర్స్ 95ప్లస్ శాతం సాధించారు.6380 మందికిపైగా లెర్నర్స్ 90ప్లస్ శాతానికిపైగా సాధించారు.ఈ పరీక్ష లెర్నర్స్‌కి దేశంలోని అగ్ర ఇంజినీరింగ్ కళశాలలో మరియు సాంకేతిక సంస్థలలో ప్రవేశానికి సహాయపడుతుంది.

## అరబిందో స్కూల్లో అలరించిన స్వపరిపాలన


ఆకట్టుకున్న స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**ఆమనగల్లు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణంలోని అరబిందో ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయంపాలన నిర్వహించారు. పాఠశాలకు చెందిన 70మంది విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉపాధ్యాయ వృత్తితో పాటు పాలనా విభాగంలోని పలు అధికారుల వేషధారణలో పాఠశాలకు హాజరై స్వయం పాలనను నిర్వహించారు. ఒకరోజు ఉపాధ్యాయబృందం తోటి విద్యార్థులకు పాఠాలు భోదించి చూపరుల మనస్సులను దోచుకున్నారు. స్వయంపాలన ముగింపు వేడుకలకు స్థానిక సిఐ జాల ఉపేందర్,ఎంఇఓ సర్దార్ నాయక్, ట్రస్మా జిల్లా కోశాధికారి చుక్క అల్లాజీగౌడ్, ట్రస్మా ప్రతినిధి అవ్వారి శివలింగంలు ముఖ్య అథితులుగా హాజరుకాగా కరస్పాండెంట్ నల్లబోలు సుధీర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వర్కాల రమణారెడ్డి, స్వయంపాలకులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా సిఐ ఉపేందర్ మాట్లాడుతూ ప్రాథమిక దశ నుండే విద్యార్థులకు భవిష్యత్తు ఆశయాల పట్ల ఉపాధ్యాయులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే ప్రతి విద్యార్థి చిన్నతనం నుండి కలలు కంటారని సూచించారు. విద్యతో పాటు సమాజంపట్ల విద్యార్థులకు అవగాహన ఏర్పరచాలని తెలియజేశారు. ప్రతి విద్యార్థిని సన్మార్గంలో ఉన్నతంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ఉపాధ్యాయులదని, తల్లిదండ్రులు అందులో భాగస్వాములు కావాలని సిఐ జాల ఉపేందర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాగా స్వయం పాలనను తిలకించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు విచ్చేసారు. ముగింపు సమావేశం సంధర్భంగా చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బోడ నరేష్, భాస్కర్, చలం, వెంకటయ్య, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

### ఆలయ నిర్మాణదాతకు సన్మానం


రేగట్టి శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న మున్నూరుకాపు సంఘం నేతలు

**ఆమనగల్లు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:**
పట్టణ సమీపంలోని అయ్యప్పకొండ వద్ద నూతనంగా నిర్మించిన శివాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ ఉత్సవాలు ప్రశాంతంగా విజయవంతంగా ముగిసింది. ఉత్సవాలు విజయవంతం కావడంతో గురుస్వామి శివభక్తుడు, ఆలయ నిర్మాణ దాత రేగట్టి శ్రీనివాస్‌కు మున్నూరుకాపు సంఘం ఘనంగా సన్మానించింది. సంఘం అధ్యక్షుడు కోట్ల వెంకటేశ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు లింగంపల్లి ఆనంద్, జెజ్జాయిల తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి చెక్కాల లక్ష్మణ్, సంఘం యూత్ ప్రెసిడెంట్ జెజ్జాయిల ఆనంద్‌కుమార్‌ల బృందం రేగట్టి శ్రీనివాస్‌ను శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జెజ్జాయిల నవీన్‌కుమార్, బి. మహేశ్, నాగులపల్లి శ్రీకాంత్, ఆకుల కిరణ్, నాగులపల్లి నాగరాజు, జెజ్జాయిల అంజి తదితరులు పాల్గొన్నారు.

### పంచాక్షరి మంత్రాన్ని పఠించాలి


పూజ కార్యక్రమంలో పాల్గొన్న శివస్వాములు

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 10,(ప్రభాతవార్త):**
శివమాల ధరించిన స్వాములు నిరంతరం పంచాక్షరి మంత్రాన్ని పఠించాలని గురుస్వామి కమ్మరి భూపాలచారి అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్లపూజ నిర్వహించారు. పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శివుని అనుగ్రహం లబిస్తుందని గురుస్వామి అన్నారు. బోళశంకరుడు కోరిన కోరికలు తీర్చే దేవుడని అన్నారు. భక్తి శ్రద్దలతో పూజిస్తే భగవంతుడు అరుణిస్తాడని ఆయన పెర్కొన్నారు. పూజ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, గోపాల్, నర్సింహులు, రామకృష్ణ, అంజి, హరీష్, రాంరెడ్డి, సత్యం,పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**తలకొండపల్లి ఫిబ్రవరి10,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పబ్బతి ఎల్లమ్మ ,తిరుమల కిష్టమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను సర్పంచ్ వరలక్ష్మి రాజేందర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం ఆ కుటుంబ సభ్యులకు తన వంతుగా 5వేల రూపాయలను ఆర్థిక సహంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రమౌళి,వార్డు మెంబర్ శీను,మీసాల మైసయ్య,సప్పిడి మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.

### రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి

**-సూరి 116వ సారి రక్తదానం**

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**
రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయస్థితిలో ఉన్న రోగులను కాపాడవచ్చని జిల్లా ఆరోగ్య సర్వీసుల సమన్వయకర్త వి.కోట్యానాయక్ అన్నారు. ఘట్‌కేసర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఎన్‌ఎఫ్‌సీనగర్‌కు చెందిన శిష్టా సూర్యనారాయణరావు రక్తదానం చేశారు. ఆసుపత్రిలోని రక్తనిధిలో ఆయన 116వ సారి రక్తదానం చేయగా డీసీహెచ్‌ఎస్ కోట్యానాయక్‌ను ఆయనను అభినందించారు. యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని రక్తం కోల్పోయి ఆపదలో ఉన్న రోగులకు రక్తం అందించవచ్చని పేర్కొన్నారు. సీహెచ్‌సీలో బ్లడ్‌బ్యాంక్ ఉందని ఎవరైనా వచ్చి రక్తదానం చేయవచ్చని ఆయన సూచించారు.

### న్యాయం చేయాలని బాధితుడి ఆందోళన

**యాచారం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** మండలంలోని మల్కీజ్‌గూడకు చెందిన వరికుప్పల రాజుకు నందివనపర్తి గ్రామ రెవిన్యూ పరిధిలోని 22, 25 సర్వే నెంబర్లలో 17 కుంటల భూమి ఉంది. ఈ విషయంపై ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2013లో సర్వే నెంబర్లకు సంబంధించి 7 గుంటల భూమిని సామా వెంకట్‌రెడ్డికి అమ్మేశామని తెలిపారు. అప్పటి నుండి మేము ఈ భూమిలో పట్టాతో కబ్జాలో ఉన్నామన్నారు. సామా వెంకట్‌రెడ్డి అక్రమంగా ఈ భూమిని ఎలాంటి సమాచారం లేకుండా గతంలో పాతుకున్న హద్దు రాళ్లను ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా వెంకటరెడ్డికి సహకరిస్తూ తిరిగి తనపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయాడు. పోలీసులతో వచ్చి తమను బెదిరింపులకు గురి చేస్తున్నాడన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దివ్యాంగుడినైన తనకు న్యాయం చేయాలని కోరారు. తమకు న్యాయం చేయని యెడల మానవ హక్కుల కమీషన్‌ను ఆశ్రయిస్తానని వెల్లడించారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు సహాయ సహకారాలు అందిస్తాం : చైర్మన్ చంద్రారెడ్డి

-బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానపత్రిక అందజేత



**నాగారం ఫిబ్రవరి10,ప్రభాతవార్త :** మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా సహాయ సహకారాలు అందిస్తామని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని భవాని నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని చైర్మన్ చంద్రారెడ్డి మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డిలకు ఆహ్వాన పత్రికను దేవాలయం కమిటీ సభ్యులు అందజేశారు.ఈ నెల 15వ తారీకు నుండి కలుష హోమంతో ప్రారంభమై 20వ.తారీకు వరకు ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని దేవాలయ కమిటీ చైర్మన్ మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి తెలిపారు. మహాశివరాత్రి పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలకు గత సంవత్సరంలో దృష్టిలో పెట్టుకుని దేవాలయంలో పార్కింగ్ ,మంచినీరు,పారిశుధ్య సిబ్బంది తదితర సహాయక చర్యలు చేపట్టాలని చైర్మన్,కమిషనర్‌ను కోరారు. అనంతరం దేవాలయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డిని దేవాలయ కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో 18వ.వార్డు కౌన్సిలర్ పంగ హరిబాబు,బర్ల భిక్షపతి ముదిరాజ్,కూరపాటి నాగేశ్వర రావు,వెంకటేశ్వర్లు,రాజ్యలక్ష్మి,కమిటీ సభ్యులు,పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్య శిక్షణతో మహిళల ఆర్థిక అభివృద్ధి

- బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్



శిక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న బీసీ సంఘం కన్వీనర్.

**తాండూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** వృత్తి నైపుణ్య శిక్షణతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించ గలరని జాతీయ బీసీ కమిషన్ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. తాండూరు పట్టణంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం బ్యాంకర్లు, గ్రామీణ ఔత్సాహికుల సంస్థ(బిఐఆర్ఈడి) ఆధ్వర్యంలో 45రోజుల పాటు ఉచితంగా ఎంబ్రాయిడరీ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం బీసీ కమిషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మహిళలు శిక్షణ పొందుతున్న డిజైన్ వర్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు భవిష్యత్తులో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో తోడ్పాటునందిస్తాయని అన్నారు. తాండూరులో ఉచిత ఎంబ్రాయిడరి శిణక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిక్షణ కేంద్రం నిర్వాహకురాలు సంధ్యారాణి, నాయకులు లక్ష్మణచారి, బస్వరాజ్, జుంటుపల్లి వెంకట్, రాము ముదిరాజ్, లక్ష్మణ్, ఉపేందర్, సురేందర్, సాయికుమార్, అనంతయ్య, శ్రీనివాస్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ద్వారా 2255 మందికి వైద్య పరీక్షలు

క్యాంపు కో ఆర్డినేటర్



రాజీవ్ గృహకల్ప కాలనీ 8 వ వార్డులో కంటివెలుగు వైద్యశిబిరంలో రోగులకు కంటీ పరీక్షలు నిర్వహిస్తున్న ఆప్తలమిత్ అధికారి ఉమామహేశ్వరీ తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలో గత 16 రోజులుగా కొనసాగుతున్న కంటి వెలుగు వైద్య శిబిరాల ద్వారా 2255 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు కంటి వెలుగు క్యాంపు కో ఆర్డినేటర్ డి. శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. పోచారం మున్సిపల్‌లోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలోని 8 వ వార్డులో 16 వ రోజున కంటి వెలుగు క్యాంపు కొనసాగింది. ఈ సందర్భంగా క్యాంపు కో ఆర్డినేటర్ డి. శ్రీనివాసులు మాట్లాడుతూ ఇప్పటి వరకు 2255 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 524 మందికి కంటి అద్దాలు అందజేసినట్లు తెలిపారు. మరో 673 మందికి కంటి అద్దాలు ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. అతి తొందరలోనే వీరికి కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉచితంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కంటి వెలుగు వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాంపు నిర్వహణలో పాల్గొంటున్న వారిలో కంటి వైద్యనిపుణులు డాక్టర్ షకీరా బేగం, ఆప్తలమిత్ ఆఫీసర్ ఉమామహేశ్వర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ ఈ. స్వప్న, ఎఎన్ఎం. నాగమణి, రామేశ్వరీ, ఆశవర్కర్లు రజిత, నళిని, పద్మ, రజిత పాల్గొన్నారు.

## నేటి నుంచి గొట్లపల్లి శివాలయ జాతర మహోత్సవాలు

**పెద్దేముల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఈ నెల 11 నుంచి (నేటి) పెద్దేముల్ మండలం గొట్లపల్లిలో శివాలయ జాతర మహోత్సవాలను జరుపనున్నట్లు ఆలయ ధర్మకర్త మల్లప్ప స్వామి తెలిపారు. ఈ సందర్భంగా మల్లప్ప స్వామి మాట్లాడుతూ ఈ నెల 11 శనివారం ఉదయం 10 గంటలకు రుద్రాభిషేకం, నవగ్రహ పూజ, హోమం, మద్యాహ్నం 3 గంటలకు పార్వతి పరమేశ్వరుల గంగ స్నానం, రాత్రికి ఒగ్గు కథ, 12న ఆదివారం ఉదయం 6 గంటలకు అగ్ని గుండం, అభిషేకం, 9 గంటలకు బోనాలు, 11.30లకు శివ పార్వతుల కల్యాణం, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. శివాలయ జాతర మహోత్సవాలలో పార్వతి పరమేశ్వరుల కల్యాణానికి హాజరై స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుర్వ శేఖర్, మహిపాల్‌రెడ్డి, బసంతురెడ్డి, చంద్రప్ప, కిషోర్ గౌడ్, బంటు అంతప్ప, నర్సప్ప పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్లప్ప స్వామి

# ఉద్యోగ సంపాదనే ధ్యేయంగా ముందుకు వెళ్లాలి

-బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** దృఢ సంకల్పంతో పోటి పరీక్షల్లో ఉద్యోగ సంపాదనే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తాండూరు డివిజన్ బీసి స్టడీ సర్కిల్‌లో గ్రూప్ =3,4 శిక్షణ పొందిన విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి కమిషన్ సభ్యులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధించిన తర్వాత నిరుద్యోగ సమస్యను తీర్చేందుకు జోనల్ వ్యవస్థను తీసుకువచ్చి 95శాతం స్థానికులకే ఉద్యోగం వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే లక్ష 32 వేల ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని అంతేకాకుండా ప్రస్తుతం వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న 90వేల పోస్టులను భరీనత చేసేందుకు నోటిఫీకేషన్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు.గ్రూప్=3,4 లో 10వేల ఐదు వందల ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల పేదలకు పోటీ పరీక్షల్లో తర్ఫీదు నిచ్చేందుకుగాను బిసి స్టడీ సర్కిల్ ద్వారా శిక్షణ ఇచ్చి వివిధ అంశాల్లో నిపుణులైన వారిచే నాణ్యమైన స్టడీ మెటీరియల్‌ను సిద్ధం చేసి అందించడం జరిగిందని ఆయన తెలిపారు.జిల్లాలో రెండు బిసి స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని జిల్లా కేంద్రంతో పాటు తాండూరు డివిజన్‌లో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసుకొని 95 మందికి పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకోవడం సంతోషదాయకమని కమిషన్ సభ్యులు అన్నారు. తాండూరు ప్రాంతానికి స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి చేసిన బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్‌కు శిక్షణ పొందిన తాండూర్ యువతి,యువకులు కృతజ్ఞతలు తెలిపారు.స్టడీ సర్కిల్ ఏర్పాటుతో మారుమూల ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్,డిబిసిడబ్ల్యూ ఉపేందర్, అసిస్టెంట్ బిసిడబ్ల్యూ భీమ్ రాజ్,బీస్టి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీశైలం పాల్గొన్నారు.

# తెలంగాణ ఆశయాలను తుంగలో తొక్కిన కెసిఆర్

-కాళేశ్వరం పేరిట కోట్ల రూపాయిలను దండుకున్నారు
-విద్యార్థులు అరిగోస పడుతున్న పట్టించుకునే వారే కరువు
-బిజెపి రాష్ట్ర కార్యదర్శి, రైల్వే బోర్డు మెంబరు ఉమారాణి



బిజేపి తీర్థం పుచ్చుకుంటున్న కందనెల్లి గ్రామస్థులు

**పెద్దేముల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణకు చెందవలసిన నీళ్ళు, నిధులు, నియామకాలు పక్క రాష్ట్రానికి తరలించి తెలంగాణ ఆశయాలను తుంగలో తొక్కిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందని బిజేపి రాష్ట్ర కార్యదర్శి, రైల్వే బోర్డు మెంబర్ ఉమారాణి ఆరోపించారు. శుక్రవారం పెద్దేముల్ మండలంలోని కందనెల్లిలో ప్రజాగోస బిజేపి భరోసా కార్నర్ సమావేశంలో 300 మందితో శక్తి కేంద్రంను ప్రారంబించారు. బిజేపి జిల్లా ప్రధానకార్యద ర్శి ఉప్పరి రమేష్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు సందీప్ కుమార్ అధ్వర్యంలో కందనెల్లి గ్రామానికి చెందిన పలువురు బిజేపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్బంగా రాష్ట్ర కార్యదర్శి, రైల్వే బోర్డు మెంబర్ ఉమారాణి మాట్లాడుతూ డబుల్ బెడ్ రూంఇండ్లు, నిరుద్యోగ భృతి, రుణమాఫీ తదితర విషయాలలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు.కాళేశ్వరం పేరిట కోట్ల రుపాయిలను దండుకున్న కేసిఆర్, మరో మారు ఎన్నికలలో ఖర్చు పెట్టేందుకు సిద్దమవుతున్నారని విమర్శించారు. మన రాష్ట్రంలోని రైతులను పట్టించుకోకుండా పంజాబ్ రాష్ట్రంలో రైతులకు సహయం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. వసతి గృహలలో విద్యార్థులు అరిగోస పడుతున్న వారిని పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. ఓటును వజ్రాయుధంగా వాడుకొని బిఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో తెలంగాణలో బిజేపి జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ బంటారం భద్రేశ్వర్, అసెంబ్లి కన్వీనర్ రజనికాంత్, మహీళా మోర్చా అధ్యక్షురాలు సాహు శ్రీలత, జిల్లా కార్యదర్శి సారా శంకర్ జీ, శక్తి కేంద్ర ఇంచార్జ్ శివరాజ్, సీనియర్ నాయకులు టి.నారాయన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు హరీష్ గౌడ్, శ్రీకాంత్, బిజేవైఎం నాయకులు భూమే నర్సింహ, విక్రమ్‌రెడ్డి, మహేష్, క్రిష్ణరెడ్డి, బూత్ అధ్యక్షులు సురేష్, నదేందర్, వంశి క్రిష్ణ, శ్రీనివాస్, వడ్డె రాజు, లక్ష్మప్ప, అరున్‌కుమార్, నవీన్ కుమార్, మారెపల్లి రాంచెందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలకు పాల్పడుతున్న ఎరుకలి శీను అరెస్టు

-మేడ్చల్ పీఎస్‌లో 7 కేసులు, ఇతర పీఎస్‌లల్లో మరో 10 కేసులు
- కొంతకాలంగా తప్పించుకు తిరుగుతున్న నిందితుడు

**మేడ్చల్, ఫిబ్రవరి 10. ప్రభాతవార్త ః** భూ కబ్జాలకు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతున్న ఓ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్‌ని మేడ్చల్ పోలీసులు నినీ ఫక్కీలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరించారు. వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్= యాప్రాల్ ప్రాంతంలో నివసించే కుతాడి శ్రీనివాస్ అలియాస్ ఎరుకలి శీను గతంలో రాజకీయ నాయకుడిగా చలామణి అయి బీఆర్ఎస్ పార్టీలో కూడ కీలక పాత్ర పోషిస్తున్నాడు. కాగ భూముల విషయంలో సెటిల్‌మెంట్లు చేయడమే కాకుండ కబ్జాలకు పాల్పడుతూ అమాయకులను బెదిరించి మోసం చేస్తున్నాడనే పేరుంది. మేడ్చల్ జిల్లాలోని జవహర్‌నగర్ మున్సిపాలిటితో పాటు మేడ్చల్ మండలంలోని పలు గ్రామాలల్లో భూముల తగాదాల్లో వివాదం ఉండటమే కాకుండ ఆస్తులను కొని కబ్జాలకు పాల్పడుతూ కొంతమంది బెదిరిస్తున్నాడనే ఆరోపనలు ఉన్నాయి. బాధితుల ఫిర్యాదు మేరకు గతంలో ఇతనిపై కేసులు నమోదు చేసిన పోలీసులు ఇతనిని అరెస్టు చేసేందుకు గాను సైబరాబాద్ కమిషనర్ అమనుతి తీసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. కాగా రెండు నెలలుగా తప్పించుకు తిరుగుతున్న ఇతను సోదరుని కుమారుడి పెండ్లికి గురువారం హాజరు కాగా కాపు కాసిన మేడ్చల్ పోలీసులు అతనిని పెండ్లి జరుగుతున్న కళ్యాణ మండపంలో సినీ ఫక్కీలో అరెస్టు చేశారు. మొదట శీను గ్యాంగ్ అతనిని అరెస్టు చేయకుండా అడ్డుకున్నప్పటికిని పోలీసులు తమ స్టైలులో అతనిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిఐ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏడు కేసులు, జవహర్‌నగర్‌తో పాటు అల్వాల్‌లో మరికొన్ని కేసులు ఇతనిపై ఉన్నట్లు, అతనిని ఎలాగైన పట్టుకోవాలనె ఉద్దేశ్యంతో గత కొంతకాలంగా పథకం వేసినట్లు ఆయన తెలిపారు. గతంలో శ్రీనివాస్‌పై పీడి కేసులు కూడ ఉన్నాయి. మేడ్చల్‌లో భూమి విషయంలో ఓ ప్రముఖుడిని బెదిరించిన కేసులో ఇతను జైలుకు కూడ వెళ్లివచ్చాడు. అయినా అతని తీరు మార్చుకోకుండా అమాయకుల భూములను కబ్జాలు చేస్తూ వారిని బెదిరించడమే కాకుండ దాడులు చేస్తాడనే ఆరోపనలు కూడ ఉన్నాయి. కాగా ఇతని కుమారుడు జవహర్‌నగర్ కార్పోరేటర్‌గా ప్రస్తుతం కొనసాగుతున్నాడు.

## ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సహకారంతో సిసి రోడ్డు

-చిట్లపల్లి సర్పంచ్ వెంకట్‌రెడ్డి



చిట్లపల్లిలో సీసీ రోడ్డు పనులను ప్రారంబిస్తున్న సర్పంచ్ వెంకట్‌రెడ్డి

**కొడంగల్,ఫిబ్రవరి 10ప్రభాతవార్త** మండల పరిధిలోని చిట్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహకారంతో నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు గ్రామసర్పంచ్ వెంకట్‌రెడ్డి అన్నారు.రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఆయన ప్రారంబించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు గ్రామంలోని అంతర్గత రోడ్డులను ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.గ్రామంలో ఇదివరకు అంతర్గత రోడ్లు ద్వంసం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండేవారని,రోడ్ల దుస్థితిపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళడంతో రూ.10 లక్షలు మంజూరీ చేయడం జరిగిందన్నారు.మంజూరైన నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.అంతేగాక రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ప్రజలు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ వివరించారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రణాళికా బద్దంగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో గ్రామస్దులు బుగ్గయ్యగౌడ్,బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ కేసీఆర్ తదితరులున్నారు.

## పట్టణంలో రోడ్ల అభివృద్ధికి చర్యలు: చైర్‌పర్సన్



కరీంగూడ రోడ్డులో మట్టిపోయించి గుంతలకు మరమ్మత్తు పనులు చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, కౌన్సిలర్ శశికళ దేవేందర్

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మున్సిపాలిటీలో రోడ్ల అభివృద్ధికి అవసరమైన పనులు చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 10, 16 వార్డుల పరిధిలోని కరీంగూడ రోడ్డులో పలుచోట్ల గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ స్పందించి ట్రాక్టర్ల ద్వారా మట్టిని తెప్పించి గుంతలపై పోయించి సమస్య పరిష్కారం చేశారు. పట్టణంలో పాత జాతీయ రహదారితో పాటు ఎదులాబాద్‌రోడ్డు, ఇతర చోట్ల మున్సిపల్ నుంచి నిధులు కేటాయించి బీటి వేయించి మరమ్మత్తులు చేపట్టడం జరిగిందన్నారు. కరీంగూడరోడ్డులో తన సొంత డబ్బులు వెచ్చించి మట్టిని పోయించి గుంతలు పూడ్చి రోడ్డుపై గుంతల సమస్య లేకుండా చేయించామని ఆమె పేర్కొన్నారు. కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్, నాయకులు బండారు రాందాస్, శ్యామల ముత్యాలు తదితరులు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు

-ఎస్సై రవిగౌడ్



చిట్లపల్లి స్టేజీ సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న ఎస్సై రవిగౌడ్

**కొడంగల్,ఫిబ్రవరి 10ప్రభాతవార్త** మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసుల నమోదుతో కఠిన చర్యలు తప్పవని ఎస్సై రవిగౌడ్ హెచ్చరించారు.శుక్రవారం హైద్రాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి కొడంగల్ మండల పరిధిలోని చిట్లపల్లి స్టేజీ సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్‌ను ధరించాలని,అలాగే ట్రిపుల్ రైడింగ్ చేస్తే జరిమానా విధిస్తామన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. అంతేగాక రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు విధిగా వాహనానికి సంభందించిన అన్ని దృవపత్రాలతో పాటు డ్రైవింగ్ లైసన్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను తరలిస్తే ఉపేక్షించేదిలేదన్నారు.ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణిస్తు గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు.

## మేడ్చల్ అక్షర డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా విజయవంతం



జాబ్‌మేళాలో పాల్గొన్న వివిధ కంపనీల ప్రతినిధులు

**మేడ్చల్, ఫిబ్రవరి 10. ప్రభాతవార్త ః** మేడ్చల్ పట్టణంలోని అక్షర డిగ్రీ కళాశాల లో శుక్రవారం జాబ్ మేళా విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 30కి పైగా వివిద కంపనీలు పాల్గొన్న పాల్గొన్న ఈ మేళాలో 480 మంది అభ్యర్థులు హాజరు కాగా 166 మంది ఎంపికయ్యారు. ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. నిరుద్యోగులైన యువతీ యువకులకు అద్భుత అవకాశాలు కల్పించేందుకు గాను ఏర్పాటు చేసిన ఈ మేళా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకున్నారని, వారు ఉన్నత శిఖరాలను చేరుకునే విదంగా తమ శాయశక్తులా కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆయా కంపనీల ప్రతినిధులతో నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమం లో సీఈవో కరస్పాండెంట్ జైపాల్‌రెడ్డి, చైర్మెన్ భాస్కర్‌రావు, డీన్ నవీన్‌కుమార్, ప్రిన్సిపల్ ప్రభాకర్, డైరెక్టర్లు చక్రదర్, చందు, ఏఓ శిల్ప పాల్గొన్నారు.

## దైవ చింతనతోనే మనస్సుకు ప్రశాంతత



ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** దైవ చింతనతోనే మనస్సుకు ప్రశాంతత ఉంటుందని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. శుక్రవారం శంకర్‌పల్లి మండలం పర్వేద గ్రామంలో శ్రీసీతారామలక్ష్మణ సహిత నవగ్రహ, గ్రామనాభి శిరి పునఃప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామాల్లో దేవుళ్లను ప్రతిష్టిస్తే ప్రజలందరూ సంతోషంగా ఉంటారన్నారు. ప్రతి ఒక ్కరు దైవ భక్తి కలిగి ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ అనితాసురేందర్‌గౌడ్, ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ పాపారావు, గుడిమల్కాపూర్ మార్కెట్ మాజీ చైర్మెన్ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సురేందర్‌గౌడ్, సాత ప్రవీణ్ కుమార్, గోపాల్ తదితరులు ఉన్నారు.

## క్రీడలతో శరీర దారుఢ్యం పెరుగుతుంది



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** క్రీడలతో శరీర దారుఢ్యం పెరుగుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. శుక్రవారం శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామంలో చేవెళ్ల నియోజకవర్గస్థాయిలో మన్నె లింగం ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువత చేడు వ్యాసనాలను బానిసలు కాకుండా క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొన్నాలని ఆకాంక్షించారు. కాగా 70జట్లు పోటీల్లో పాల్గొంటున్నట్లు నిర్వహకులు తెలిపారు. మొదటి బహుమతి లక్ష రూపాయాలు రెండవ బహుమతి 50వేలు అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైరె ్మన్ పాపారావు, ఏఎంసీ మాజీ చైర్మెన్ రాజునాయక్, మండల బీసీసెల్ అధ్యక్షుడు మన్నెలింగం, బీఆర్ఎస్ మండల మైనార్టీ అధ్యక్షుడు ఫరీద్, నాయకులు వెంకట్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం

-బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక



నందిగామలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎస్సీ విభాగంలో జిల్లా కన్వీనర్ నర్సింహ్మా

**నందిగామ ఫిబ్రవరి10,ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో విమర్శలు,ప్రతివిమర్శలు సర్వసాదరణమే కాని కావాలని ,ఉద్దేశపూర్వకంగా వాఖ్యాలు చేస్తూ మనోభావాలను దేబ్బతీస్తే చూస్తూ ఉరుకోమని రంగారెడ్డి జిల్లా ఎస్పీ విభాగం కన్వీనర్ బోమ్మగళ్ల నర్సింహ్మా హెచ్చరించారు.శుక్రవారం ఆయన నందిగామలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.అర్హులను పక్కనబెట్టి,ఉన్నోళ్లకు దళిత బంధు,ఇచ్చారని ఎంపిటిసి కొమ్ము కృష్ణ ఆరోపించడంలో తప్పేముందని అన్నారు.లేనోళ్లకు దళితబంధు ఇవ్వాలని,మాజీ సర్పంచ్‌గా,ఎంపిటిసిగా,జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడిగా కొమ్ముకృష్ణ దళితుల పక్షపాతిగా మాట్లాడే హక్కు లేదా? అన్ని ప్రశ్నించారు.అన్నదమ్ములా ఉన్న దళిత కుటుంబాల్లో రాజకీయాల పేరుతో చిచ్చురగిల్చోద్దని హితువుపలికారు.గరీబీ హాటావో పథకంతో కూడు,గూడు,గుడ్డ నివ్వడమే కాకుండా దళితులకు ప్రభుత్వ భూములిచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ నేతలను కించపరిచే వాఖ్యలు చేసి మా పార్టీ కార్యకర్తల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.ప్రజలకు సేవ చేయడం తమ అదృష్టంగా భావిస్తామని,గ్రామ అభివృద్ధికి వ్యతిరేకులం కామన్నారు.ఈ సమావేశంలో నందిగామ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు ఉమ్మెంతాల అంతయ్య,కాంగ్రెస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు బాలమణి,కాంగ్రెస్ నాయకులు చెన్నగళ్ల యాదగిరి,శివ్వగల్ల సుమన్ ,సప్పిడి మహేశ్,తదితరులున్నారు.

## పార్టీ పటిష్టతకు కృషి చేయాలి



నూతన అధ్యక్షునికి నియామక పత్రాలను అందజేస్తున్న అనంతయ్య

**జిల్లేడు చౌదరిగూడ, ఫిబ్రవరి 10,(ప్రభాతవార్త):** మండలంలోని ఆయా గ్రామాల నాయకులు బిఎస్పి పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మైసగళ్ల అనంత య్య అన్నారు. శుక్రవారం జిల్లేడు చౌదరిగూడ మండలంలోని తూంపల్లి గ్రామంలో బీఎస్పి నూతన సెక్టార్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా దేపల్లి నర్సింహులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో బాధ్యతలు తీసుకున్న వారు గ్రామంలో పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేయాలని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల సాధనం కోసం తమ పార్టీ నాయకులు ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి మండల అడ్వైజర్ బాలయ్య, రాధకృష్ణ, యాదయ్య, యాదయ్య, సాయిలు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు

**జిల్లేడు చౌదరిగూడ, ఫిబ్రవరి 10,(ప్రభాతవార్త):** ఆంగ్లపదజాల పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్లాస్ మెట్ క్లబ్ వారు బహుమతులు ప్రధానం చేశారు. జిల్లేడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థి జూనియర్ విభాగం, 8వ తరగతి భారత్ తేజ సినియర్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచారు. వీరిద్దకి క్లాస్ మెట్ క్లబ్ వారు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నర్సింహులుగుప్త, హన్సుద్దిన్, శంకరయ్య, శంకర్ నాయక్, రాజునాయక్, కిషన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి బహుమతులు అందజేస్తున్న క్లాస్ మెట్ క్లబ్ సభ్యులు